# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..


9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 133 | వరంగల్ | శుక్రవారం, 06 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02


# సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు

■ **స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం**




**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలేరు మండలానికి సంబందించిన 26మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 26లక్షల 03వేల 016రూపాయల విలువగల చెక్కులను, ధర్మసాగర్ మండలానికి సంబందించిన 69మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 69లక్షల 08వేల 004రూపాయల విలువగల చెక్కులను, కాజీపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన 6గురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 06లక్షల 696రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు అవినీతి, అక్రమాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికినా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఎన్నికప్పుడే రాజకీయాలు చేయాలని, ఎన్నికల తర్వాత అందరం కలిసి గ్రామ అభివృద్ధి కోసం పని చేయాలని అన్నారు. అనవసర విషయాల జోలికి వెళ్ళకూడదని అందరిని గౌరవిస్తూ స్నేహ పూర్వకంగా నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## చిలక జోస్యం.. విను నాయక..

'ఉన్నది ఉన్నట్టు చెబుతా.. మంచి చెబుతా.. చెడు చెబుతా.. మా చిలకమ్మ మాట పొల్లుపోదు..' అంటూ కూర్చున్న జ్యోతిష్యుడిని ఆసక్తిగా పరిశీలించారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో ప్రచారంలో భాగంగా ఆయన పర్యటించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న ఓ చిలక జ్యోతిష్యుడితో ఎర్రబెల్లి ఇలా ఆసక్తిగా ముచ్చటించారు. - పాలకుర్తి వాణి, తొర్రూరు



## మేడారం హుండీల లెక్కింపు షురూ

మేడారం మహాజాతరలో ఏర్పాటు చేసిన మొత్తం 828 హుండీలకు గాను తొలిరోజు గురువారం హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో 125 హుండీలను లెక్కించగా రూ.2 కోట్ల 49 లక్షల 65 వేల రూపాయల ఆదాయం లభించినట్లు మేడారం ఈఓ వెల్లడించారు.



## దేవరుప్పులలో పెద్దపులి సంచారం..!

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతరంపురం సరిహద్దులలో పెద్దపులి సంచరిస్తున్నట్టు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు. దేవరుప్పుల మండలం సీతరంపురం, చుట్టూ ప్రక్కన గ్రామాలలో అధికారులు దండోరా చాటింపు వేసి ప్రజలను,రైతులను అలెర్ట్ చేశారు. జనగామ నుండి పెద్దపులి సంచరిస్తూ వస్తుందని అన్నారు.పులి కథలికలు ఎవరైనా గుర్తిస్తే సమాచార ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు కోరారు.

## తొర్రూరులో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

వార్డులను కలియ తీరుగుతున్న అత్తకోడళ్లు


2






# గడపగడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థన

**కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే, ఝాన్సీరెడ్డి వినతి**



పాలకుర్తి వాణి, తొర్రూరు: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి జోరు ప్రచారంతో దూసుకెళ్తున్నారు. అన్ని వార్డుల్లో కలియ తిరుగుతూ పాదయాత్ర చేపడుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరిని కలిసి ఓటేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మున్సిపాలిటీ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రచారంలో తెలిపారు.

# సర్పంచ్ పెద్దికి సన్మానం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సేన జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు గౌడ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను ఘనంగా శాలువతో సన్మానించి, షీల్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో సుప్రజ హాస్పిటల్ ఎండి డాక్టర్ శివ, విజయ్ గౌడ్, ఘనగాని మల్లేష్ గౌడ్,బత్తిని రాజు గౌడ్, జాజుల శ్రీనివాస్ గౌడ్, నూతి శ్రీకాంత్ గౌడ్,చెరుకు సుధాకర్ గౌడ్, రేఖ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.





## ఘనంగా వన మైసమ్మ పోలీ వేడుకలు

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండలం లోని రామవరం గ్రామం లో గౌడ కులస్తులకు ఆరాధ్యదైవం అయిన వన మైసమ్మ కు ఘణంగాపోలి వేడుకలు నిర్వహించారు. కంట్లమహేశ్వరకీ,రేణుకా ఎల్లమ్మ తల్లి కీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్, గౌడ సోసైటీ అధ్యక్షుడు బొమ్మ గానీ వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షుడు గిరగాని యాకన్న గౌడ్, కోశాధికారి బాల్నె కుమార స్వామి గౌడ్, డైరెక్టర్ లు జోమ్మ గాని కొంరయ్యిగౌడ్, ఆకుల యాకమల్లుగౌడ్, కు నూరు సైదులు గౌడ్,మాదాస్ వీరయ్య గౌడ్ ,గనగాని చంద్ర మౌళి గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ మాట్లాడారు.



# తొర్రూరులో గులాబీ శ్రేణుల జోరు ప్రచారం

**ప్రచారంలో పాల్గొన్న మాజీ దయాకర్ రావు, ఉష**



**పాలకుర్తి వాణి, తొర్రూరు:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉష దంపతులు ఇంటింటా ప్రచారం జోరుగా చేపడుతున్నారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులను గడపగడపకు గెలిపించాలని కోరారు. దయాకర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందని, మరలా బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.



## కార్మెల్ విద్యాలయంలో ఉత్సాహంగా క్రీడల పోటీలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి మండలంలోని కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో చీఫ్ మినిస్టర్ సెకండ్ అసెంబ్లీ లెవెల్ స్పోర్ట్స్ గేమ్స్ ను డిప్యూటీ కలెక్టర్ బెనుషాలోమ్ బుధవారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ లెజె బెత్ ఆధ్వర్యంలో గెలుపొందిన క్రీడాకారులకు సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్, ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో వేదవతి, ఎంఈఓ పోతుగంటి నరసయ్య బహుమతులు అందజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను వినియోగం చేసుకోవాలి



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** ఆరోగ్యం మే మాహబాగ్యం మనీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగం చేసుకోవాలనీ రామవరం సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ కోరారు. గ్రామం లో నీ నాల్గవ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన ఆరోగ్య లక్ష్మీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ,బాలెంతలు అంగన్వాడీ సెంటర్ లొకి వచ్చి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన,అక్షారఅబ్యాసం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాకీ నాగమణి, అంగన్వాడీ టీచర్ బాల్నె రేణుకా దేవి , వినియోగదారుల తల్లులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341